శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# అంగరంగ వైభవంగా ఓనం వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 24, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్లో మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఓనం సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆనంద్ , నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, హోటల్ అసోసియేషన్ రాష్ట్ర నేత అమరావతి కృష్ణారెడ్డి,టీం గ్లోబల్ వరల్డ్ విజేత సాధికా అన్సారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ఓనం పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. అలాంటి పండుగ నిర్వహించడం ఆనందకరంగా ఉందన్నారు. తన జన్మస్థలం కేరళ అని కాలేజీ సమయంలో మలయాళంలో మాట్లాడామని దాదాపు 10 ఏళ్ల తర్వాత నెల్లూరు టౌన్ హాల్‌లో కేరళ ఉద్దేశించి మలయాళంలో మాట్లాడే అవకాశం దక్కిందన్నారు. నెల్లూరు జిల్లాలో కేరళీయులు అనేక సేవా కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా ఓనం పండుగ వేడుకల్లో తాను పాల్గొంటున్నాను అన్నారు. అనేక రంగాల్లో వృత్తుల్లో కేరళీయులు ఉన్నారని వారు ఎంతో నమ్మకమైన వ్యక్తులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజీ గోపి ,కార్యదర్శి మధు, ట్రజరర్ సిద్ధోష్, చైర్మన్ మురుగన్, ఐమా జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నందకుమార్, ఏపీ అధ్యక్షుడు చాచాపాన్, జాన్సన్, కుమార్ నాయర్, దోర్నాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 19347 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో56.430టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 340, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.460 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి నారాయణ

**- చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానాన్ని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి**



**నెల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త-వైద్యం** మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం పరిశీలించారు. చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానాన్ని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాలు ప్రకారం అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.85లక్షల లెగసీ వేస్ట్ ఉందన్నారు. ఇప్పటి వరకు 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో రూ.13లక్షల టన్నుల చెత్త మిగిలి ఉందన్నారు. మచిలీపట్నంలో మొత్తం 42వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించామన్నారు. ఇక్కడ అదనంగా మెషీన్లు ఏర్పాటు చేసి త్వరితగతిన చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త కూడా వదిలి వెళ్లిపోయిందన్నారు. చెత్త పన్ను వేసినా చెత్తను తొలగించని చెత్త ప్రభుత్వ వైసీపీది అన్నారు. ప్రజలకు రోగాలకు కారణమయ్యే ఘన, ద్రవ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా సీఎం చంద్రబాబు చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు వచ్చే 7500టన్నుల సాలిడ్ వేస్ట్ కోసం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం రాబోయే రెండేళ్లలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సండే ఆన్ సైకిల్



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులకు అనుగుణంగా, యస్.పి. జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు, పోలీస్ పరేడ్ మైదానంలో సండే ఆన్ సైకిల్ అనే కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు నిర్వహించారు. "ఫిట్ నెస్ కి డోస్ ఆదా గంట రోజ్" అనే నినాదంతో సామూహిక యోగాసనాలు, సైకిల్ ర్యాలీ చేపట్టారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు సైకిల్ తొక్కడం ద్వారా శరీరానికి అవసరమైన వ్యాయామం లభిస్తుందని, తద్వారా గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం, మధుమేహం వంటి అనేక రకాల సమస్యలను నివారించవచ్చని అందరూ అభిప్రాయపడ్డారు. అనంతరం స్థానిక యోగ గురువు హెచ్ సీ మురళి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో యస్.బి. డిఎస్పి శ్రీనివాస రావు, మహిళా స్టేషన్ డిఎస్పి కె. రామారావు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభంగా ఆరాధన మహోత్సవం

**- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన సోమిరెడ్డి దంపతులు - శోభాయమానంగా రథోత్సవం - కనువిందు చేసిన తెప్ప మహోత్సవం**





**వెంకటాచలం,ఆగష్టు 24,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన గొలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాల భాగంగా చివరి రోజు ఆరాధన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.చివరి రోజు కావడంతో రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వెంకయ్య స్వామి దర్శించినందుకు భక్తులు తరలి వచ్చారు.ఉదయం 9 గంటలకు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ (సతీమణి) వెంకయ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈవో బాల సుబ్రహ్మణ్యం వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**రథోత్సవాన్ని ప్రారంభించిన సోమిరెడ్డి**

ఆరాధన ఉత్సవాల్లో భాగంగా లో వెంకయ్య స్వామి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా పూలతో అలంకరించారు. వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని రథంపై ఆశీనులు చేశారు. ఈవో బాలసుబ్రహ్మణ్యం,ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రథోత్సవాన్ని రథాన్ని లాగి ప్రారంభించారు.రథోత్సవం సందర్భంగా రథము చుట్టూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథాన్ని గొలగమూడి గ్రామంలో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.రథాన్ని లాగే సందర్భంలో మహిళలు,భక్తులు రథం పైన మిరియాలు,ఉప్పు,పూలు చల్లి ఓం నారాయణ,ఆది నారాయణ అంటూ భక్తుల కోలహాలం నడుమ రథోత్సవం సాగింది.రథాన్ని లాగేందుకు అదిక సంఖ్యలో భక్తులు పోటీ పడ్డారు.రథోత్సవానికి ఉభయకర్తలుగా సౌత్ ఆమలూరుకు చెందిన పచ్చా శ్రీహరి నాయుడు,సురేష్ నాయుడు,వెంకటేశ్వర్ల నాయుడు,రాధా కృష్ణ నాయుడు,శ్రీనివాసుల నాయుడు వ్యవహరించారు.మధ్యాహ్నం,రాత్రి అన్న సమర్పణ స్వర్గీయ కట్టం రెడ్డి విజయమోహన్ రెడ్డి సతీమణి రాజ్యలక్ష్మి,రోహిత్ రెడ్డి (కుమారుడు)ఏర్పాటు చేశారు.

**కనువిందు చేసిన తెప్ప మహోత్సవం**

ఆరాధనలో భాగంగా చివరి రోజు స్వామి వారి తెప్ప మహోత్సవాన్ని కనువిందుగా నిర్వహించారు. కోనేరుని శుభ్ర పరిచి కోనేరు చుట్టూ విద్యుత్ దీపాల కాంతుల నడుమ స్వామి వారి తెప్పను అత్యంత వైభవంగా పూలతో అలంకరించారు.రాత్రి 8 గంటల సమయంలో వెంకయ్య స్వామిని తెప్ప పై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.తెప్ప మహోత్సవం తిలకించేందుకు అదిక సంఖ్యలో మహిళలు,భక్తులు కోనేరు వద్దకు చేరుకొని స్వామి వారి తెప్ప మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. తెప్ప మహోత్సవ సందర్భంగా కోనేరు చుట్టూ భాణా సంచా పేల్చారు.

# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులతో భేటీ అయిన ఎమ్మెల్యే



**కోవూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాతిరెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం తిరుపతిలోని వారి నివాసానికి చేరుకున్న ప్రశాంతమ్మను నాని దంపతులు సాదరంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు.

# వైభవంగా భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధన



**సంగం ఆగష్టు 24 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్యస్వామి ఆరాదన మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకీసేవ కన్నుల పండుగగా నిర్వహించారు. ఉభయకర్తలుగా కనుమూరు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కనుమూరు విజయలక్ష్మీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు,ఉభయకర్తలు సంయుక్తగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కనుమూరు సోదరులు మరియు పెద్దినేని సోదరులు అన్నారెడ్డిపాళెం బండా హరికిషోర్‌రెడ్డి, మెట్టు సుమన్‌రెడ్డి, బొల్ల ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.



# నెల్లూరులో భారీ ఎత్తున కార్డన్ సెర్చ్

**- ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత తనిఖీలు - 113 బైకులు, 7 ఆటోలు స్వాధీనం**






**నెల్లూరు క్రైమ్ ఆగష్టు 24, ప్రభాతవార్త :** నెల్లూరు టౌన్ సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ సిబ్బంది ఆదివారం మెగా కార్డన్ సర్చ్ నిర్వహించారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా, నెల్లూరు టౌన్ సబ్ డివిజన్ లోని 6 పోలీస్ స్టేషన్స్ పరిధిలలో మెగా కార్డన్ సర్చ్ ఆపరేషన్స్ చేపట్టారు. జిల్లా యస్.పి. జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, టౌన్ డిఎస్పి సింధు ప్రియల ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి 350 మందితో ఆపరేషన్ నిర్వహించారు. చిన్న బజార్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం దగ్గర కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన పత్రాలు లేని 17 బైకులు, 3 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. నవాబ్ పేట పరిధిలోని ఉడ్ హౌస్ సంగం దగ్గర కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన పత్రాలు లేని 16 బైకులు, 1 ఆటో, సంతపేట పరిధిలోని కపాడిపాలెం దగ్గర కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన పత్రాలు లేని 20 బైకులు స్వాధీనం చేసుకోవటం జరిగింది. దర్గామిట్ట పరిధిలోని సారాయి అంగడి సెంటర్ దగ్గర సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన పత్రాలు లేని 27 బైకులు, వేదాయపాలెం పరిధిలోని వైఎస్ఆర్ నగర్ దగ్గర తనిఖీల్లో సరైన పత్రాలు లేని 21 బైకులు, 3 ఆటోలు స్వాధీనం, బాలాజీ నగర్ పరిధిలోని వెలగ చెట్టు సంగం దగ్గర సరైన పత్రాలు లేని 12 బైకులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 113 బైకులు, 3 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా చూడండి ఆపరేషన్ తరచూ జరుగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల నిర్మూల నకు కఠిన ఆదేశాల్లో భాగంగా అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ శోధన ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడమన్నారు. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు కానీ, డయల్ 112/100కు కానీ తెలియజేయాలని కోరారు.

# కొత్త రేషన్ కార్డులు



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 24, ప్రభాతవార్త** నెల్లూరు ఆర్డీఓ కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు నేటి నుంచి అందిన సమాచారం మేరకు నేటి నుంచి కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్న సందర్భంగా మీ రేషన్ కార్డు ఏ రేషన్ షాపు/ ఏ సచివాలయానికి మ్యాప్ అయిందో ఇలా తెలుసుకోమని సూచించారు. మీ రైస్ కార్డు ఏ రేషన్ షాపు/ సచివాలయంనకు మ్యాప్ అయిందో తెలుసుకోండి ఇలా.. ఎందుకంటే పోర్టబిలిటీ లో రేషన్ పొందినట్టు.. కొత్త స్మార్ట్ కార్డు పొందడం జరగదు. ఎక్కడ మ్యాప్ అయితే అక్కడే తీసుకోవాలి. చాలా మందికి వారి రైస్ కార్డు ఎక్కడ మ్యాప్ అయిందో తెలీదు పోర్టబిలిటీ వలన అలాంటి వారి కోసం **హెచ్‌టీటీపీఎస్:// ఈపీడీఎస్1.ఏపీ.జీవోవీ.ఇన్ /ఈపీడీఎస్ ఏపీ/ఈపీడీఎస్** ఈ లింక్ ఓపెన్ చేశాక డిపార్టమెంట్ ఆఫ్ కన్జ్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ సప్లైయర్స్, ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అని ఓపెన్ అవుతుంది. అందులో డాష్‌బోర్డులోకి వెళ్ళండి.. ఈపీడీఎస్ అని వస్తుంది. అందులో రైస్ కార్డు సెర్చ్ అని వస్తుంది. అందులో మీ రైస్ కార్డు డీటెయిల్స్ ఎంటర్ చేస్తే మీ యొక్క రైస్ కార్డు ఏ రేషన్ షాపు/ సచివాలయంనకు మ్యాప్ అయినాదో వస్తుంది. మీరు అక్కడికి వెళ్లి మీ స్మార్ట్ కార్డు పొందవలసి ఉంటుంది.

# అల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ని అభివృద్ధి చేస్తాం

**అల్లూరు,ఆగస్టు 24, ప్రభాతవార్త :** అల్లూరులో మరుగునపడిన ఆర్టీసీ బస్టాండ్ ను ఆదివారం నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరు లోని ఆర్టీసీ బస్టాండ్ ను ప్రజలకు అందుబాటులో కి తెచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని డి ఎస్ ఆర్ ట్రస్ట్ వారి సహకారంతో బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగిందని. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఎంతో శుభసూచకమని అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సహకారంతో మరియు ఆర్టీసీ సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని. కె ఎన్ ఆర్ ఫౌండేషన్ వారు బస్సు షెల్టరు నిర్మించేందుకు ముందుకు రావటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్టీసీ టు మేనేజర్ రమేష్. డిప్యూటీ ఇంజనీర్ ఫయాజ్ అహ్మద్. స్థానిక నాయకులు రామి శెట్టి కృష్ణ చైతన్య. కత్తుల శ్రీకాంత్. నజీర్ భాష. దేవళ్ళ హరి ప్రసాద్ రెడ్డి. మల్లికార్జున్ సింగ్. బాబాయ్. కె ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు జోసెఫ్. కమల్ సింగ్ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధన



**మనుబోలు ఆగష్టు 24 ప్రభాతవార్త :** మనుబోలు చెర్లోపల్లి రైల్వేగేట్ సమీపాన ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి దేవస్థానం వద్ద ఆదివారం నాడు ఆరాధన సందర్భంగా స్వామి వారికి ముందు గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, దునిపూజ, ఆదిత్యాధి నవగ్రహ పూజ, పంచామృ తాభిషేకం నూతన పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మధ్యహ్నం 12 గంటలకు అదిక సంఖ్యలో మహిళలు కలిశాలతో దేవాలయం చుట్టు ప్రదక్షణలు నిర్వహించి ఓం నారాయణ,ఆదినారాయణ నామస్మరణల మద్య ఆలయ ప్రదక్షణ నిర్వహించారు.వెంకయ్యస్వామి భక్తి గీతాలతో భజనలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయ దాతలుగా ముంగర విజయ్‌బాస్కర్‌రెడ్డి, విజయమ్మ వ్యవహరించారు. గుండుబోయిన వెంకయ్యయాదవ్ కార్యక్రమాలన్నిటిని పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికి తీర్ధ ప్రసాదాలు అంద చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## కాకాణితోనే మా అడుగులు



**మనుబోలు ఆగష్టు 24 ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎన్నో కష్టాలు పోరాటా లను అధిగమించి జైలు గోడలను దాటి మరల నెల్లూరుకి మా మద్యకు విచ్చేశారనిఈ సందర్భంగా మనుబోలు మండల వైసిపి కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌సెల్ నాయకులు కనిమల మల్లికార్జున , పరిమళ శివరామకృష్ణ తమ ప్రియతమ నేతకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిజాయితీగా ప్రజల పక్షాన ఎల్లప్పుడు ప్రజలతో ఉండే మా అన్న ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఈరోజు మరల మనందరి మద్యకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆయన వెంట ఎల్లప్పుడు ఉంటు ఆయనతోనే మా అడుగులు వేస్తు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉదయగిరిలో ట్యాంకు బండ్ చుట్టూ ముళ్ళ చెట్లు తొలగించాలి



**ఉదయగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆదివారం కావలి రోడ్డు మార్గంలోని కరెంటు ఆఫీసు ఎదురుగా ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ ముళ్ల చెట్లు ఏపుగా పెరిగాయి. సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం, పంచాయతీ కార్యదర్శి కరిముల్లా ఆధ్వర్యంలో ఆదివారం ట్యాంకు చుట్టూ ఉన్న చెట్లను తొలగించి శుభ్రపరిచారు. దీంతో కాలనీ వాసులు అభినందనలు తెలిపారు.

## గంగిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ లేఅవుట్లను పరిశీలించిన పీడీ



**ఉదయగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో గల గంగిరెడ్డిపల్లిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేఅవుట్లను జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ టి.వేణుగోపాల్ ఆదివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పేదల ఇళ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలని కోరారు. పెండింగ్లో ఉన్న బిల్లులను సకాలంలో చెల్లిస్తామని తెలిపారు. ఆయన వెంట ఇన్‌ఛార్జ్ డీఈ పీరాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమం నిర్వహించిన సీఐ



**ఉదయగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్‌పరిధిలోని జేసీబీ ఓనర్లకు అవగాహన కార్యక్రమాన్ని సీఐ ఎన్.వెంకటరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జేసీబీతో గ్రావెల్‌ను తోలుకోవడానికి సరైన ఆయా శాఖల నుండి ఖచ్చితమైన పర్మిషన్లు కలిగి ఉండాలని లేని పక్షంలో మైనింగ్ యాక్ట్ ప్రకారం నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6గంటల లోపు స్పష్టమైన ఆదేశాలు పర్మిషన్లు కలిగి ఉన్న వాళ్ల మాత్రమే గ్రావెల్ తోలకాలు జరపాలని ఎలాంటి ఇంటిమేషన్ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఘాటుగా హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న గ్రావెల్ తవ్వకాల వార్తలపై స్పందించిన సీఐ ఎన్.వెంకటరావు ఉదయగిరి సర్కిల్ ఆఫీసులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి జేసీబీ ఓనర్లకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎస్సై 2 ఏ.శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సొంత నిధులతో పెయింటింగ్ వేయిస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు



**ఉదయగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని అన్ని విగ్రహాలకు దివంగత మహానేత ప్రియతమ నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సెప్టెంబర్ 2వ తేదీ వర్ధంతి కార్యక్రమాన్ని ఉదయగిరి మండలంలోని అన్ని మహానేత విగ్రహాలకు తమ సొంత ఖర్చులతో పెయింటింగ్స్ వేయించి సిద్ధం చేస్తున్న ఉయదగిరి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కొండా రాజగోపాల్‌రెడ్డి సెప్టెంబర్ ఒకటో తేదీ నాటికి అన్ని విగ్రహాలకు త్వరితగతిన పెయింటింగ్ వేస్తానని ఆయన అన్నారు.

## సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర రెడ్డి మృతికి సంతాపం



**కావలి,ఆగస్టు24,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా,రెండు సార్లు లోక్ సభ సభ్యునిగా అవిరళ కృషిచేసిన సురవరం సుధాకర రెడ్డి మృతి కి ఆదివారం లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు 1942 మార్చి 25వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావు పల్లి గ్రామంలో జన్మించిన సురవరం సుధాకర రెడ్డి విద్యార్థి ఉద్యమ అగ్ర నేతగా, యువజన నేతగా జాతీయస్థాయిలో కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు. దేశవ్యాప్తంగా పేదలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషిచేసి తన 83వ ఏట అనారోగ్యంతో మరణించినారని తెలిపారు. భారత కమ్యూనిస్ట్ పార్టీలో అంచెలంచలుగా ఎదిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా 7 సంవత్సరాల పాటు సేవలందించి నారన్నారు. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి సురవరం సుధాకర రెడ్డికి బాబాయి కావడం విశేషం. వారి వారసత్వ లక్షణాలను పునికి పుచ్చుకుని గొప్ప స్థాయికి ఎదిగినారన్నారు. దేశ హితం కాంక్షించి దేశ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించినారన్నారు. ఎర్రజెండా చేతపట్టి జీవితాంతం ఉద్యమించిన మహనేతను దేశం కోల్పోయిందన్నారు. నేటి యువత సురవరం సుధాకర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రగతికి ప్రజాస్వామ్య విలువల కొరకు నిరంతరంకృషి చేయాలని కోరినారు

## వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి



**వింజమూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :** వినాయక చవితి శుభ సందర్భంగా ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే నవరాత్రులకు వినాయక మండపాలను ఏర్పాటు చేసేవారు అనుమతులు తప్పక తీసుకోవాలని కలిగిరి సీఐ వెంకట రమణ వింజమూరు ఎస్సై వీర ప్రతాప్‌లు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వ్యక్తులు వెబ్‌సైట్లో గణేష్ ఉత్సవ 2025 అనుమతి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారుని పేరు చెరవాణి నంబరు ఈ మెయిల్ చిరునామా అసోసియేషన్ లేదా కమిటీ పేరు మండపం ఏర్పాటు స్థలం విగ్రహం ఎత్తు మండపం ఎత్తు సబ్ డివిజన్ పోలీసు స్టేషన్ పరిధి ఉత్సవ కమిటీ సభ్యులకు ఫోన్ నెంబర్లు నిమజ్జనం తేదీ సమయం వాహన వివరాలు పూర్తి చేసి దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా విగ్రహాలు మండపాలు పందిరుల ఏర్పాటు చేయకూడదని తెలిపారు. డిజేలు అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టంలు ఉపయోగించరాదన్నారు. వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకున్న వారికి క్యూఆర్ కోడ్ ఓపెన్ అవుతుందని సదర్ కోడ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసి మండపం వద్ద తప్పనిసరిగా ఉంచాలన్నారు. అలాగే మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని వారు కోరారు. నియమ నిబంధనలను పాటించక విరుద్దంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దాసరపల్లి హైవే వద్ద రోడ్డు ప్రమాదం

**ఉదయగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని దాసరపల్లి హైవే సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దుత్తలూరు మండలం సోమల రేగడ గ్రామానికి చెందిన నారాయణరెడ్డి పనుల నిమిత్తం ఉదయగిరి వచ్చి పని ముగించుకుని స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా ఒక్క సారిగా గేదెలు అడ్డు రావడంతో అదుపు తప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. నారాయణరెడ్డికి స్వల్ప గాయాలు కావడంతో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు 108 వాహనంలో ఉదయగిరి ఆసుపత్రికి తరలించారు.

## వినాయక చవితి ఉత్సవాలు సామరస్యంగా నిర్వహించుకోవాలి



**ఉలవపాడు, ఆగష్టు 24, ప్రభాతవార్త :** మండలంలో గల గ్రామాల్లో నిర్వహించే వినాయక చవితి మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్థానిక ఎస్సై అంకమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో సామరస్యంగా జరుపుకోవాలని, వినాయక చవితి మండపాలకు పోలీసుల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక చవితి పండుగల్లో ఏర్పాటు చేసే మండపాల వల్ల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. పండుగలో డీజేలు, బాణసంచా, లౌడ్ స్పీకర్లు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వినాయక మండపాల కమిటీ వారే బాధ్యత వహించాలన్నారు. చట్టాన్ని దిక్కరించి ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు అల్లిక మధు అభినందనలు




**వింజమూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కొండాపురం మండలం గరిమన పెంట సొసైటీ ఛైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన అల్లిక మధు మండల టీడీపీ నేతలతో కలిసి అభినందనలు తెలియజేశారు. ఆదివారం వింజమూ రులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఛైర్మన్ అల్లిక మధు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరక్టర్ యారవ కృష్ణయ్య, మండల మాజీ ఉపాధ్యక్షులు పోలినేని చంద్రబాబు యూనిట్ ఇన్‌ఛార్జీ రామ్మోహన్, మాజీ సర్పంచ్ ఏలూరు వెంకటేశ్వర్లు, పొట్టిపల్లి మాజీ సర్పంచ్ గద్దె రాగయ్య, గరిమెనపంట సొసైటీ డైరక్టర్లు వేమిరెడ్డి నర్సారెడ్డి, వెలుగోటి కొండయ్యలతో కలిసి ఎమ్మెల్యేను కలిసి తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను గుర్తించే పార్టీగా వాళ్ళని ఆదరించే ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ నిలుస్తారని వారన్నారు. అభివృద్ధికి చిహ్నంగా నియోజవకర్గాన్ని రూపురేఖలు మార్చేందుకు నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే అండదండలతో సొసైటీ మరింత అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.



## వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు



**కలువాయి ఆగష్టు 24 ప్రభాతవార్త :** కలువాయి మండల శాఖ వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ సోమిశెట్టి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జోన్ ఛైర్మన్ ఫ్రెండ్లి విజిట్ కార్యక్రమంలో భాగంగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్దు లకు ,యాచకులకు అల్పాహారం పండ్లు పలహా రాలు, మజ్జిగ,నీటి వసతిని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర‍మంలో వాసవిక్లబ్ సభ్యులు అమర్తలూరు వెంకట రాజేష్, కొలపర్తి వెంకటేష్, జిల్లా వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కందుకూరిని సత్కరించిన కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు

**కావలి, ఆగష్టు 24, ప్రభాతవార్త:** కావలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం శాశ్వత గౌరవ అధ్యక్షులు కందుకూరి వెంకట సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారిగా రెండవసారి నియమించిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థానం కమిటీ సభ్యులు దుశ్వాలవాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం శాశ్వత గౌరవ అధ్యక్షుడు గ్రంధిరమేష్. అధ్యక్షులు బచ్చు వీరస్వామి, ఉపాధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త,కార్యదర్శి చీదెళ్ల రామచంద్ర రావు, కోశాధికారి నల్లూరు రోశయ్య, జాయింట్ సెక్రెటరీ చెక్క వెంకట సత్యనారాయణ, బర్నారుకందుకూరి వెంకటసుబ్బ, సత్యనారాయణ మరియు దేవస్థాన కమిటీ సభ్యులు అనుమాల శెట్టి శివకుమార్, గాదం శెట్టి వేణుగోపాల్ ,గాదం శెట్టి మధుసూదన్ రావు,ఏల్చూరి వెంకటరవి కుమార్, బొగ్గవరపు సత్య,పెండ్యాల వేమారావు, ఒరుగంటి సురేష్ కుమార్ ,పేరూరు లక్ష్మీనారాయణ,నేరెళ్ల జ్వాల సుబ్బారావు, మరియు దేవస్థానానికి ముఖ్యమైన వారు అయినటువంటి సత్యనారాయణ, మట్ట మల్లికా ర్జున,బైసాని సురేష్ లు పాల్గొన్నారు

## బిసిలు ఐక్యంగా ఉండాలి



**మనుబోలు ఆగష్టు 24 ప్రభాతవార్త :** బిసిలంతా ఐక్యంగా ఉండాలని బిసి ఐక్య వేదిక తీర్మానించింది. మనుబోలు లోని పద్మావతి కళ్యాణ మండపంలో రాజకీయ పార్టీలకు అతీతంగా బిసి ఐక్యవేదిక సమా వేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమా వేశంలో గ్రామంలో జ్యోతిరావు పూలే సా విత్రి భాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. త్వరలో మండలస్థాయి సమావేశాన్నిన ఏర్పాటు చేసి బిసి సమస్యలపై పోరాటం చేస్తామని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం నాయకులు ఆశం సురేష్, పాశం నాగరాజు,కన్న సుబ్బయ్య, పెనుబాక మహేష్, శివుడు రాజాగౌడ్ ,బండి కట్టు రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగవాన్ వెంకయ్యస్వామి ఆరాదన మహోత్సవం



చేజర్ల ఆగష్టు 24 ప్రభాతవార్త చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లి గ్రామంలో ఆది వారం భగవాన్ వెంకయ్యస్వామి 27 వ ఆరాదన మహోత్సవం వైభవంగా జరి గింది. ఆలయ వ్యవస్థాపకులు ఆత్మకూరు నియోజకర్గం మాజీ ఎమ్మెల్యే,తెలు గు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యా క్షులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం వెం కయ్యస్వామి వారికి అభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం ప్రసాదాలను భక్తులను పంపిణి చేశారు .రాత్రి గ్రా మోత్సవం పల్లకీ సేవల ను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కా ర్యక్ర మానికి విచ్చేసిన భక్తు లకు అన్న ప్రసాద విత రణ జరిగింది. వేడుకలలో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మా లు భక్తులను ఆకట్టుకు న్నాయి.



ఈకార్య క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. సిద్దుల నాయు డు,కొమ్మి రమేష్‌నా యు డు,వాళ్ళ కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

## నేటి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణి



**కలువాయి ఆగష్టు 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి ఉదయం 10 గంటలకు ఆయా గ్రామాలలోని సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 10 గంటల నుండి నూతన రేషన్‌కార్డులను పంపిణి చేయనున్నట్లు ఇన్‌చార్జి తహసిల్దారు దబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ లబ్దిదారులు అయిన ప్రజలు ఇంటి వద్దనే ఉండి నూతన రైస్‌కార్డులను తీసుకోని అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసిల్దారు కోరారు. 13 వేల 414,స్మార్ట్‌కార్డులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రాష్ట్రంలో నేరాలకు ఘోరాలకు రూట్ మ్యాప్ వేసిన పార్టీ వైయస్సార్సీపి

**– బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్**



**కావలి,ఆగస్ట్ 24, ప్రభాత వార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదు సంవత్సరాల పాలన అంత నేరాలు ఘోరాలతో రూట్ మ్యాప్ ఏర్పాటు చేసిందని భరతీయ జనత పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ తెలియజేశారు.కావలి 1వ పట్టణ బిజేపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ మాట్లాడారు.ఇటీవల కాలంలో కావలి నియోజకవర్గంలో అనేక రకములైన సంఘటనలు జరుగుతున్నాయని తెలియజేశారు.ఇటీవల మాజీ మంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కావలిలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొన్నిటికి సమాధానం చెప్పాలని మాట్లాడటం జరిగిందని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి దగ్గర నుండి మంత్రులు,ఎమ్మెల్యేలు ఏ విధంగా అవినీతికి పాల్పడ్డారో అందరికి తెలుసునన్నారు.కావలి పట్టణంలో అమృత పథకం పైలాన్ను ఏ విధంగా రాత్రికి రాత్రి ద్వంసం చేసి చిన్న రాయి కూడా లేకుండా చేసిన ఘనత వైయస్సార్సీపిదన్నారు.ఈ మధ్య కాలంలో తుమ్మలపెంట వద్ద జలజీవన్ మిషన్ కు సంభందించిన శిలా పలకాలను ఏ విధంగా ద్వంసం చేశారో అందరికి తెలుసునన్నారు.దళిత సోదరులు కారుణాకర్ ఏ విధంగా చనిపోయాడో హర్షా ని ఏ విధంగా హింసించారో అందిరికి తెలుసన్నారు.కావలి నియోజకవర్గంలో దందాలు,దోపిడీలు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిదన్నారు.ఎవరు ప్రాపర్టీ డ్రోన్ కెమరాలు ఎగురవేసేటప్పుడు వారి అనుమతి అవసరం లేదా అని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రశ్నించడం జరిగింది.రామి రెడ్డి ప్రతాప్ రెడ్డి కుమార్ ఇంటి ముందు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఇప్పటికి కూడా ప్రభుత్వానికి అప్పజెప్పలేదన్నారు.మీరేమన్నా నిజాయితి పరులా అని ప్రశ్నించడం జరిగింది.గతంలో కూడా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన దోపిడీలు,దౌర్జన్యాల మీద ప్రమాణం చేయమని అడగడం జరిగిందన్నారు.ఇంతవరకు సమాధానం చెప్పలేదన్నారు.కోట్లాది రూపాయలు ఈ ప్రాంతంలో దోచుకున్నది వైయస్సార్సీపి నాయకులు కాదా అన్నారు.ఎమ్మెల్యే దగుమాట వెంకట కృష్ణ రెడ్డి క్వారి మీద నేనే డ్రోన్లు ఎగరవేసానని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు.నలుగురు వ్యక్తులు వెళ్లి డ్రోన్లు ఎగురవేసి గంటల తరపడి ఆ ప్రాంతంలో ఉండవలసిన అవసరం ఏంటి అని అన్నారు.స్వాయానా ఎమ్మెల్యే దగుమాటి నా మీద హత్య ప్రయత్నానికి వచ్చారని చెప్పడం జరిగిందని ఆయన చెప్పడానికి గల కారణం మీరు నేరపూరితమైన సంఘటనలు చేశారు కాబట్టి బయపడి చెప్పడం జరిగిందన్నారు.ఈ కేసుపై పోలీసులు ఎంక్వైరి చేసి చట్టం తన పని తాను చేసుకుంటు పోతుందన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మంచివాడని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కితాబ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఆయన ఒకటే అడుగుతున్నామన్నారు మీరు కోర్టు లో ఉన్న ఫైల్స్‌ను కూడా దొంగలించారని అందరూ అను కుంటున్నారని ఇది వాస్తవమ కాదా నీకే తెలియాలన్నారు.కావలి లో మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్ల మీద ఆయన ఆఫీసు మీద దాడి చేయించటమే కాకుండా ఆయన భర్య మీద ఎస్సీ,ఎస్టీ కేసును మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పెట్టించడం వాస్తవం కాదా అని అన్నారు.ప్రస్తుతం మీ దాకా వస్తే కాని కనిపించదా అని అన్నారు.మీరు కదా కావలి నియోజకవర్గంలో దౌర్జన్యాలు,దుర్మార్గాలు చేసిందన్నారు.విలేకరులను రెండు వర్గాల చీల్చింది మీరు కాదా అన్నారు.వార్తా సీనియర్ రిపోర్టర్ ఒలేటి నాగేశ్వర్ రావు పై దాడి చేయించింది మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే దగుమాటి పై హత్య యత్నం కేసులో మీరే వచ్చి లొంగిపోతామని చెప్పడం జరిగిందన్నారు.మీరు ఇంతవరకు లొంగిపోలేదని లొంగిపోయి మీరు నిజాయితీని నిరూపించేకోవాలన్నారు.మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు.ఏదైనా మీరు చేస్తే ఒప్పు ఎమ్మెల్యే కృష్ణా రెడ్డి చేస్తే తప్పా అని ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి గత ఐదు సంవత్సరాలల్లో చేసిన అవినీతికి ప్రస్తుతం కనిపించకుండా పోయే పరిస్థితి వచ్చిందన్నారు.నేను ఏదైనా తప్పులు చెప్పి ఉంటే ప్రమాణం చెద్దామన్నారు.రామిరెడ్డ ప్రతాప్ కుమార్ రెడ్డి చేసే ప్రతి అవినీతి కార్యక్రమాన్ని బిజేపీ(భారతీయ జనత పార్టీ)తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజేపీ కావలి 1వ పట్టణ అధ్యక్షులు మందా కిరణ్ కుమార్,ఎస్సీ మోచ్చ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పరుసు వెంకటేశ్వర్లు వల్లెపు తిరుపతయ్య,దేవాండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 10 కేజీల గంజాయి స్వాధీనం



**వెంకటాచలం ఆగస్టు 24 ప్రభాత్ వార్త:** అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఎట్టకేలకు వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ఆదివారం ఉద యం స్వాధీనం చేసుకున్నారు. అసిస్టెంట్ కమిష నర్ ఎక్సైజ్ అండ్ ప్రొవిజన్ శాఖ ఆదేశాల దయాసాగర్, ఏ ఈ ఎస్ జగదీశ్వర్ రెడ్డి సూచన‍లతో వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా ఒరిస్సాకు చెందిన శ్యామ్ పార్టీ కారా, మోటి సింగ్ పుట్టియా ఇద్దరు గంజా యిని తరలించి తిరుపతి విక్రయించేందుకు వెళుతున్నట్లు విచారణలో తేలింది. దీంతో ఇద్దరు వ్యక్తుల ను అదు పులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 80,000/-ఉంటుందని తెలిపారు. ఎన్పోర్స్మెంటు సీఐ అనిత, పూర్ణ కుమార్,, సిబ్బంది, కిరణ్ కుమారు, కిరణ్ సింగు, సుబ్ర మణ్యం పాల్గొన్నారు.

## వైభవంగా భగవాన్ వెంకయ్యస్వామి 31 వ ఆరాధన



**కలువాయి ఆగష్టు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయిలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ అవదూత భగవాన్ వెంకయ్యస్వామివారి 31 వ ఆరాధన అదే విధంగా భగవాన్ షిరిడిసాయి బాబా స్వామి వారి 30 వ ఆరాధన మహోత్స వాలను ఆలయ నిర్వాహకులు కొండ్రా కృష్ణారెడ్డి ,మంజులా దంపతులు శ్రీ వెంకయ్య స్వా మి భక్త మండలిఆద్వర్యంలో ఆదివారం వైభ వంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వేకోజామున సుప్రభాతంతో ప్రారం భమై గణపతి పూజ,పుణ్యాహవచనం,సహస్రనామార్చన,పంచామృత అభిషేకాలు అనంతరం గోపూజ, మంగళహారతి కార్యక్రమాలను అర్చకులు సుబ్రమణ్యం శర్మ,నాగభూషణ శర్మలు నిర్వహించారు.మద్యహ్నం అన్న ప్రసాద వితరణను భక్తులకు అందజేశారు. గత 31 సంవత్సరాల నుండి స్వామి వారి ఆరాధన మహోత్సవాలను నిర్వహిస్తున్న తరుణంలో గ్రామ పరిసరాల నుండి పెద్ద ఎత్తున భకులు పాల్గొని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కృష్ణారెడ్డి, మంజులా మాట్లాడుతుఆలయ కార్యక్రమాలకు భక్తుల సహకారం అందిస్తు , నవభారతి విద్యాల యం అదినేత పులివర్తి పుల్లయ్యనాయుడు,సహయ సహకారాలతో మద్యం నుండి రాత్రి వరకు భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేయడం జరిగిందని అదే విధంగా భక్తులకు త్రాగునీటిని కోటంరెడ్డి రాధాకృ ష్ణారెడ్డి అందించగా రావూరు దశదరామిరెడ్డి,గౌతమ్ డెకరేషన్ వెంకటేశ్వర్లు, మావిళ్ళ నరసబాబు, భక్తుల సహకార ంతో ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ అలకంణకు సహకరించారని కృష్ణారెడ్డి పేర్కున్నారు. అదే విధంగా చీపినాపి ,కలువాయి, భక్త బృందం చే నిర్వహించిన హరేరామ భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకు న్నాయి. మన్నెం వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా బాణా సంచాను అందజేయగా స్వామి వారి భక్తులు కార్యక్రమానలు పర్యవేక్షించారు.

## మారకపోతే మీకే ఇబ్బందులు



**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** మర్డర్ కేసులో జీవితకాల శిక్ష పడి జైలులో ఉంటూ పెరోల్‌పై విడుదలై వచ్చిన గుడి స్వరూప్ ఆదివారం కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన రౌడీ మేళాలో పాల్గొని వారికి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ తాను అనవసరంగా ఒకరి కారణంగా మర్డర్ కేసులో ఇరుక్కుని ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నానని, ప్రతి రోజూ తాను పడే బాధ ఎవరికి రాకూడదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్టేషన్ పరిధిలో కేడీలుగా, రౌడీలుగా అనుమానితులుగా లిస్టులో ఉన్నవారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో మంచిగా కలిసిపోవాలన్నారు. రౌడీలుగా , కేడీలుగా ఉన్న వారు సమాజంలో వస్తున్న మార్పులను గమనించి మారాలని , మారకపోతే నాలాగా జైలులో పడి జీవితకాలం మగ్గాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారికి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వరూప్ చెప్పిన అంశాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని మంచిగా మారాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అనుమతి లేని కేబుల్ వైర్లను తొలగించాలి



**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, ఇనమడుగు ట్రాన్స్‌కో విద్యుత్ సెక్షన్ల పరిధిలో విద్యుత్ స్తంభాలపై అనుమతి లేకుండా కొంతమంది కేబుల్ టీవీ ఆపరేటర్లు కుబుళ్లు ఏర్పాటు చేసుకున్నారని ఏడు రోజులు లోగా వాటిని తొలగించేలా సంబంధిత కేబుల్ టీవీ ఆపరేటర్లు దృష్టి పెట్టాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీం మధుసూదన్‌రెడ్డి,అన్నారు. స్థానిక ట్రాన్స్‌కో డీఈ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ శాఖచే అనుమతించబడిన కంటే ఎక్కువ సంఖ్యలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్లు లాగటం, కొన్ని ప్రాంతాల్లో స్తంభాల మీదే కేబుల్ వైర్లు చుట్టలు వేసి ఉన్నారన్నారు. దీని వలన తమ శాఖ లైన్‌మెన్లు అత్యవసర సమయాల్లో స్తంభాలపై ఎక్కడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వాడకంలో లేని విద్యుత్ శాఖ అనుమతి లేని కేబుళ్లను విద్యుత్ స్తంభాలపై నుంచి పూర్తిగా తొలగించాలన్నారు. చుట్టలు చుట్టలుగా ఉన్న కేబుళ్లను సజావుగా అమర్చుకోవాలన్నారు. తద్వారా లైన్‌మెన్లకు ఎటువంటి అడ్డంకి లేకుండా మరమ్మతులు చేసేందుకు వీలు ఉంటుందన్నారు. విద్యుత్ శాఖ అనుమతి లేకుండా అదనంగా వేసిన డిష్ కేబుళ్లను తొలగించాలన్నారు. వారంలోగా ఈ కేబుళ్లను తొలగించకపోతే విద్యుత్ శాఖ సిబ్బందిచే సంబంధిత వైర్లను తొలగించడం జరుగుతుందన్నారు. కేబుళ్ల మూలంగా ఎటువంటి విద్యుత్ ప్రమాదం జరిగినా సంబంధిత కేబుల్ ఆపరేటర్లే బాధ్యత వహించాలన్నారు.

## స్త్రీ శక్తి సభకు సర్వం సిద్ధం




**కోవూరు,ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి ఆదివారం జరిగే సభా స్థలి ఏర్పాట్లను టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి , పెఆన్న డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డిలు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సభకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు హాజరవుతున్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా టీడీపీ నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ఏర్పాట్లలో కోవూరు మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, సాయిరెడ్డి, బెల్లంకొండ విజయకుమార్,బాల రవి, టవికుమార్, తదితరులు జరుగుతున్న ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్.. ఏడిపింఛన్

– మండలంలో ఇదీ సంగతి







**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఇటీవల వికలాంగుల పింఛన్లలో అనర్హులు ఎక్కువమంది లబ్ది పొందుతున్నారనే దిశగా రీ వెరిఫికేషన్ ఇటీవల సంబంధిత వైద్యుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా జరిగింది. అయితే ఎన్నో సంవత్సరాలుగా పింఛన్ పొందుతున్న అర్హత కలిగిన అనేక మంది లబ్దిదారులను వికలాంగత్వం ఆశించిన మేర లేదని కోవూరు మండలంలో 93 మందిని తొలగించడం జరిగింది. మరో 37 మందికి ఆశించిన మేర వికలాంగత్వం లేదని 15 వేల నుంచి 6 వేలు, 4 వేలుకు తగ్గిస్తూ ఇటీవల సంబంధిత శాఖ నుంచి లబ్దిదారులకు, దివ్యాంగులకు ఆదేశాలు వచ్చాయి. కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో మొత్తం 130 మంది దివ్యాంగులకు సంబంధించి రీ వెరిఫికేషన్‌లో వారిలో కొందరు అనర్హత వేటు పడి తొలగించగా.. మరికొంతమందికి పింఛన్‌ను భారీ స్థాయిలో తగ్గించారు. గత సంవత్సరాలుగా తాము పింఛన్లు పొందుతున్నా తమకు అన్యాయం చేశారని సంబంధిత దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– మంచంలో ఉన్న వ్యక్తికి..**

ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి పడవల వేణుగోపాల్‌రావు, గత సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అన్ని కార్యక్రమాలు మంచంలోనే జరుగుతున్నాయి. ఇతనికి సదరం సర్టిఫికేట్‌లో 85 శాతం కూడా సంబంధిత వైద్యులు ధృవీకరణ పత్రం ఇచ్చారు. ఇప్పటివరకు 15 వేలు పొందుతున్న వేణుగోపాల్ రానున్న నెల నుంచి కేవలం 6 వేలు మాత్రమే ఇస్తామని సంబంధిత శాఖ నుంచి వేణుగోపాల్ కుటుంబానికి ఆదేశాలు వచ్చాయి. కూలీ నాలీ పనులు చేసుకుంటూ వేణుగోపాల్ భార్య భర్తను పోషించుకుంటుంది. ప్రస్తుతం పింఛన్‌ను తగ్గించడంతో మా పరిస్థితి ఏమిటని వారు వాపోతున్నారు.

**– మాట్లాడలేదు.. చెయ్యి పనిచేయదు**

ఈ పాప పేరు వై. సుప్రజ. గత సంవత్సరాలుగా వికలాంగుల పథకం కింద 6 వేలు పింఛన్ పొందుతూనే ఉంది. మాటలు రావు. ఒక చెయ్యి, కాలు పోలియోతో బాధ పడుతూ ఉంది. ఈ పాపకు 85 శాతం వికలాంగత్వం ఉందని కూడా సదరం సర్టిఫికెట్‌లో ఇటీవల అందజేశారు. దీంతో పాటు ఇటీవల కేంద్ర ప్రభుత్వం యునిక్ డిసేబుల్ ఐడీ కూడా సుప్రజకు అందించింది. అందులో వందశాతం ఉన్నట్లు నమోదైంది. ప్రస్తుతం ఈ పాప తల్లి కూలీ నాలీ పనులు చేసుకుంటూ బిడ్డను పోషించుకుంటుంది. ప్రస్తుతం ఈ పాపకు ఇస్తున్న పింఛన్ కూడా తొలగించడంతో తల్లిఎంపీడీవో కార్యాలయానికి తమ పరిస్థితిని బోరుబోరున వెల్లడీసుకుంది. ఈ విధంగా మండలంలో తొలగించిన పింఛన్లలో అనేక మంది అర్హులు కూడా ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు అర్హత కలిగిన వారికి పింఛన్లు అందజేసేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**– అర్హులందరికీ న్యాయం చేస్తాం : ఎంపీడీవో**

అర్హత కలిగిన ఏ పింఛన్‌ను తొలగించడం జరగదని, అటువంటి వారి వివరాలను పరిశీలన చేసి వారందరికీ తిరిగి పింఛన్ అందించేలా తగు చొరవ తీసుకుంటామని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దీనికి సంబంధించి 16 సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లకు పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారికి తప్పక పింఛన్ వస్తుందని ,ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## కండలేరులో 31.700 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),ఆగష్టు24ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం నాటికి జళాశయంలో 31.700 టీయం సీల నిటిమట్టం నమోదు అయినట్లు కండ లేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమ శిల కండ లేరు వరద కాలువ ద్వారా జళాశ యంలోకి 882 0 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జళాశయం నుం డి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1285 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1425 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అంకమ్మతల్లి దర్శనానానికి పెద్ద ఎత్తున భక్తులు



**రాపూరు, ఆగష్టు24ప్రభాతవార్త :** మండలంలోని వెపినాపి గ్రామ దేవతైన పోతుకోండ అంకమ్మ తల్లి దర్శించుకునేందుకు ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు అంకమ్మ కోండకు చేరుకున్నారు. భక్తులు భక్తితో ప్రార్థిస్తే కోరిన కోరికలు నేరవేర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న అంకమ్మ తల్లిని దర్శించుకునేందుకు రాపూరు మండలం నుండే కాక జిల్లాలోని ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకోని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తునవచ్చిన భక్తులకుఆలయ అర్చక స్వాములు అమ్మవారితీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

నా క్లయింట్ అయిన ఆవుల లక్ష్మమ్మ భర్త ఆవుల రమేష్ నెల్లూరు, సుందరయ్య కాలనీకి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్లు నెంబర్లు 3137/1995 ఇంటి నుండి జిరాక్స్‌కు వెళ్ళుతుండగా పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
Cell: 9550262656

## అల్లిమడుగు కు దక్కిన ఎస్టి కోటాలో డిఎస్సి లో జిల్లాలో తోలి ర్యాంక్



**బిట్రగుంట,ఆగస్టు 24,ప్రభాతవార్త:** బోగోలు మండలం అల్లిమడుగు సంఘానికి చెందిన బచ్చు. స్వర్ణ కు ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి లో ర్యాంకుల జాబితా లో ఎస్టి కోటాలో జిల్లా లో తొలి ర్యాంక్ లభించింది.కృష్ణా జిల్లా పామర్రు లో కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొంది ర్యాంక్ సాధించడం పట్ల పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.పురుషులు లతో పాటు సమానం గా ప్రతిభ కనపరుస్తున్నారని మహిళలు తెలియజేయడంలో ఎలాంటి సందేహం లేదు. తనను అన్ని విధాలుగా ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, అధ్యాపకులుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ



**బిట్రగుంట ఆగస్టు 24 ప్రభాతవార్త:** బోగోలు మండల వ్యవసాయకార్మిక సం ఘం 5 వ మహా సభ సిపిఎం కార్యాల యం లో ఆదివారం జరిగింది. ఉప్పాల యానాధయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసా య కార్మికుల సమస్యలకు అండగా ఉంటా మన్నారు. వారి హక్కుల కోసం పోరాటా లను ఉధృతం చేస్తామన్నారు. రేషన్ దుకాణల ద్వారా అన్ని రకాల నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల నూతన కమిటీ ని ఎన్నుకొన్నారు. మండల కమిటీ అధ్యక్షులు గా డమ్ము భాస్కర్, కార్యదర్శి గా తుమ్మల వెంకయ్య ను ఎన్నుకొన్నారు.అక్టోబర్ 5 న ఎల్లాయపాలెం జరిగే జిల్లా వ్యవసాయ కార్మిక సభను జయప్రదం చేయాలని తీర్మానించారు. ఇంకా ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హ్యాట్సాఫ్ పోలీస్ సార్!



**బిట్రగుంట,ఆగస్టు 24, ప్రభాతవార్త:** బిట్రగుంట గ్రామానికి చెందిన ఎర్రన మహేందర్ రెడ్డి ఆయన చెల్లెలు ప్రశాంతిగార్లు వాళ్ళ స్వగ్రామం బిట్రగుంట కు పోవుటగాను బెంగళూరు నుండి నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ఆటో లో మర్చిపోయిన వస్తువులు నెల్లూరు ట్రాఫిక్ పోలీస్‌ల సహకారం తో బాధితులకు అప్పాజెప్పిన సంఘటన ఆదివారం జరిగింది.బెంగళూరు నుండి నెల్లూరు లో బస్సు దిగి అక్కడి నుండి ఆటోలో ఆత్మకూరు బస్టా ండ్ వద్దకు వచ్చి ఆత్మకూరు బస్టాండ్ లో బిట్రగుంట బస్సు ఎక్కి వాళ్ళ స్వగ్రానికి వెళ్లి, వారి లగేజ్ చూసు కోగా ఒక బ్యాగ్ మిస్ అయినట్లు గమనించి సదరు విషయాన్ని వాళ్ళ సమీప బంధువైన నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ వద్ద నివాసం ఉంటున్న నోటి మాల్యాద్రి రెడ్డి కి తెలుపగా విషయం మాల్యాద్రి రెడ్డి ఆ విషయాన్ని నార్త్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ చెప్పారు. వెంటనే ట్రాఫిక్ సిఐ ట్రాఫిక్ లో పనిచేయుచున్న పిసి.2972 పొన్ను స్వామికు తగు సూచనలు ఇచ్చి కమాండ్ కంట్రోల్ కు పంపడం అయినది. పోలీసు కామెంట్ కంట్రోల్ నందు పనిచేయుచున్న షేక్ హైదర్ ఆలీ సహకారంతో సదరు ఆటోను గుర్తించి ఆటోడ్రైవర్ వద్ద నుంచి మహేందర్ రెడ్డికి సంబంధించినటువంటి వారి బ్యాగు స్వాధీనం చేసుకొని వారికి అప్పగించడమైనది సదర్ బ్యాగులో వారికి సంబంధించి దుస్తులు, 20 వేల రూపాయల నగదు ఉన్నవి అందులకుగాను మహేందర్ రెడ్డి ఆయన చెల్లెలు మరియు సమీప బంధువైన మాల్యాద్రి రెడ్డి కి పోలీస్ శాఖ కు కృతజ్ఞతలు తెలిపినారు..

## పూర్వ విద్యార్థుల కలయిక దైవ స్వరూపం



**కావలి, ఆగస్టు 24, ప్రభాతవార్త:**పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట కలవడం ఒక దైవ స్వరూపంగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు కావలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 1977 నుండి 1979 సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కావలి కృష్ణం రాజేశ్వరమ్మ టౌన్ హాల్ నందు కలుసుకుని అక్కడి నుండి కావలి సమీపంలోని రామాయపట్నం బీచ్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ కూడా దాదాపుగా రిటైర్డ్ అయినవారే అయినా కూడా ప్రస్తుతం యవ్వన దశలో ఉన్న విధంగా ఉత్సాహంగా ఉరకలేస్తూ గత స్మృతులను నెమరు వేసుకు ంటూ ఎంతో ఆనందంగా గడిపారు అనంతరం ఎవరెవరు ఎక్కడెక్కడ ఉండేది ఏమి చేస్తుండేది వారి కుటు ంబ విషయాలను ఒకరినొకరు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడారు పూర్వ విద్యార్థులందరూ ఈ విధంగా ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియ జేశారు మన కుటుంబాలలో ఏ కార్యక్రమం జరిగిన ఒకరినొకరు పిలుచుకుంటూ సంబంధాలను దగ్గర చేసుకోవాలని తెలియజేశారు ఇదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుంటూ ఉందామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విశ్రాంత బ్యాంక్ మేనేజర్ బి.వి నారాయణ, విశ్రాంత ఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ పసుపులేటి బాబురావు, విశ్రాంత ఏఎస్ఐ పి.హరి ప్రసాద్, శారదా టెక్స్టైల్స్ అధినేత స్వాములు, మాజీ కౌన్సిలర్ షేక్ షాహుల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డైరెక్టర్ నందనవనం మధుసూదన్ రావు, రమేష్ సిల్వర్ ప్యాలస్ అధినేత నల్లూరి వెంకట రమేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మనోహర్ బాబు, విశ్రాంత తాసిల్దార్ హమీద్, విశ్రాంత పంచాయతీ రాజ్. ఎఇ సింగ్ ,రెవెన్యూ డిపార్ట్మెంట్ పి జనార్దన్ రావు, కాట వెంకటరమణారెడ్డి తదితర పూర్వ విద్యా ర్థులు పాల్గొన్నారు

## డిఎస్సీ హిందీ పండిట్ జిల్లా టాపర్‌కు ముస్లీం మైనారిటీస్ సన్మానం



**రాపూరు, ఆగష్టు24ప్రభాతవార్త :** ఉపాధ్యాయ నియమకం డిఎస్సీ 2025లో హింది పండిట్ విభాగంలో జిల్లా టాపర్‌గా, టిజిటీ విభాగంలో రీజనల్ టాపర్‌గా నిలిచిన సయ్యద్ షబనాజ్‌ను ఆదివారం రాపూరు మండల ముస్లీం మైనారిటీస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మసీదుపేటలోని ఆమె నివాసానికి చెందిన మైనారిటీ నాయకులు ఆమెకు శాలువా కప్పి, పులగుచ్చం ఆందజేసి,స్వీట్లు తినిపించి అభినందించారు. రాపూరుకు చెందిన మైనారిటీ విద్యార్థి, టిజిటిలో లోకల్ విభాగంలో రిజనల్ టాపర్‌గా, ఎస్ఎ విభాగంలో జిల్లా టాపర్‌గా నిలవడం పట్ల వారు ఆమె తల్లి తండ్రులైన సిరాజ్,సర్తాజ్‌లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్, టిడిపి నాయుడు సికిందర్, వైసిపి నాయకులు అబ్దుల్ ఘని, 7వ వార్డు సభ్యురాలు ఆరీఫా, విశ్రాంత ఉపాధ్యాయుడు ఇబ్రహీంతో పాటు పలువురు మస్లీం, మైనారిటీస్ మత పెద్దలు తదితరులున్నారు.

## కోవూరులో సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక




**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరులోని సీతాపోలయ్య భవనంలో ఆదివారం సీఐటీయూ మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టీవీ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మివర్గాన్ని కుంగదీస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి తెచ్చిన కొత్త లేబర్ చట్టంతో కార్మికుల హక్కులు కరిగిపోయి నిరుద్యోగం పెరిగి యువత రోడ్డున పడుతున్నారన్నారు. భద్రత కనీస వేతనాలు సామాజిక హక్కులు కోల్పోతున్న తరుణంలో కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక సమస్యల పట్ల స్పందించాలన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ఉపయోగించి ప్రమాద బీమా, వైద్య సదుపాయాలు వృద్ధాప్య పింఛన్ వంటి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కమిటీని 13 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టి. హరి, కార్యదర్శిగా వి. సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నేతలు శేషయ్య, గోపాల్, సుజాతమ్మ, అఫ్రోజ్, ఖాజావలి, చెన్నయ్య, విజయకుమార్, యస్థాని, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు



**రాపూరు, ఆగష్టు24ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని తిక్కన పార్కు వద్ద వున్న శ్రీశ్రీశ్రీ గోలగమూడి వెంకయ్య స్వామి ఆశ్రమంలో స్వామి వారి ఆరాధనోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషే కాలు, పూలాంగి సేవ, పూజలు నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేకంగా భజన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. గరిమనపెంటలో మండలంలోని తెగచర్ల పంచాయితీలోని గరిమనపెంట గ్రామంలో వున్న శ్రీశ్రీశ్రీ భగవాన్ గోలగమూడి వెంకయ్య స్వామి వారి ఆశ్రమంలో ఆదివారం స్వామి వారికి ఆరాధనోత్సవాల సందర్భంగా ఉదయం స్వామి వారికి అభిషేకం, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వారికి భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎస్‌జీటి బిసి(సి) విబాగంలో జిల్లా టాపర్‌గా శారా శైలజ



**రాపూరు, ఆగష్టు24ప్రభాతవార్త :** రాష్ట ప్రభుత్వం ప్రతిష్ఠాతకంగా ఉపాధ్యాయుల నియామకం కోసం చేపట్టిన మోగా డిఎస్సీ 2025లో ఎస్‌జిటి బిసి(సి) విభాగంలో నెల్లూరు జిల్లా టాపర్‌గా రాపూరుకు చెందిన శారా శైలజ నిలిచింది రాపూరులోని చర్చి కాంపౌండ్‌లో వుంటున్న తురుమెల్ల సురేష్ కుమార్ కుమార్తె అయిన శైలజ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ నియామకంలో ప్రథమ స్థానం సాదించడం పట్ల రాపూరు మండలానికి చెందిన పలువరు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## గణేష్ మండపాల ఏర్పాటు స్థలాలు పరిశీలించిన ఎస్ఐ



**రాపూరు, ఆగష్టు24ప్రబాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాల ఏర్పాటుకు సంబందించి స్థలాలను ఆదివారం రాపూరు ఎస్ఐ యం. వెంకట రాజేష్ సిబ్బందితో కలసి పరిశీలించారు. అన్‌లైన్‌లో చేసుకున్న ధరఖాస్తులకు సంబందించిన గ్రామాలలో ఆయన స్థలలాను పరిశీలించి ఉత్సవ ఏర్పట్ల నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశమై ప్రభుత్వ నిభందనలకు లోబడి గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో డిజెల ఏర్పాటు చేయరాదని, మద్యం సేవించి వివాదాలకు దిగకూడదని, మండపాల వద్ద 24 గంటలకు నిర్వహకులు పర్యవేక్షణ వుండాలని ఆయన సూచించారు. ఇంకనూ ఉత్సవాలకు అనుమతులు పొందని వారు తప్పని సరిగా అన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని ఆయన కోరారు.

## వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు



**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరులోని సాలుచింతల సెంటర్‌లో వెలసి ఉన్న అవధూత భగవాన్ వెంకయ్య స్వామి వారి ఆరాధనోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ వైస్ చైర్మన్ సింగంశెట్టి లతమ్మ, భాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయాన్ని పరిమళ పుష్పాలతో విద్యుద్దీపాల వెలుగులతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్, లతమ్మ దంపతులు ఆలయంలో గణపతి పూజ, కలశ స్థాపన పంచామృతాభిషేకం కార్యక్రమాలను వేద పండితుల వేద మంత్రాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో అన్నదాన కార్యక్రమాన్ని భారీస్థాయిలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సంగం పిఎసిఎస్ అధ్యక్షులు గుండ్లపల్లికి ఘన సన్మానం



**సంగం ఆగష్టు 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో సంగం పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమితులైన గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్‌ని పడమటి పాళెం నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ మర్రి సందీప్‌యాదవ్, తరుణవాయి తెలుగుదేశం నాయకులు దేగా రామచంద్రయ్య, మర్రిప్రసాద్, దేగా శ్రీనివాసులు, ప్రేమ్ చందు, మొలతాటి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్‌కి సముచిత స్థానం ఇచ్చారని వారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గుండ్లపల్లి శ్రీనివాసులు మొదటి నుండి టిడిపిలోనే కొనసాగుతు పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని, అలాగే సొసైటీని కూడా అభివృద్ధి చేస్తారని వారు పేర్కొన్నారు. సన్మానం చేసిన అభిమానులందరికి శ్రీనివాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## విచారణాధికారి ఎదుట హాజరైన కాకాణి

**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం పొదలకూరు మైనింగ్ కేసులో విచారణాధికారైన నెల్లూరు రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ముందు హాజరైయ్యారు. పొదలకూరు పోలీసులు నమోదుచేసిన అక్రమ కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదులోపు కేసు విచారణాధికారి ఎదుట హాజరుకావాలని సూచించడంతో ఆయన రూరల్ డిఎస్పీ ఎదుట హాజరైయ్యారు. కేసులు కోర్టు పరిధిలో ఉన్న దృష్ట్యా తానేమి మాట్లాడలేనని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్‌సీపి నేతలు, కార్యకర్తలున్నారు.

## నెల్లూరు రూరల్ వైసీపీకి భారీ షాక్

**- టీడీపీ కండువా కప్పుకున్న అశోక్ రెడ్డి, సునీల్ యాదవ్**



**నెల్లూరు రూరల్ ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాజకీయాల్లో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. దేవరపాలెం సర్పంచ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డి, కొండ్లపూడి వైసీపీ నాయకుడు అల్లం సునీల్ యాదవ్ వందలాదిమంది అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ రూరల్ కార్యాలయంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ చేరికతో రూరల్ రాజకీయ సమీకరణాలు మారిపోవనున్నాయని స్థానిక నేతలు అభిప్రాయపడుతున్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ చేరిక కార్యక్రమం కార్యాలయంలో నూతన ఉత్తేజంతో జరిగింది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో నాయకులు టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి రూరల్ కార్యాలయం జనంతో కిటకిటలాడింది. వందలమంది కార్యకర్తలు కుటుంబాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ పాలన కారణంగానే వైసీపీ శ్రేణులు పెద్దస్థాయిలో టీడీపీలో చేరుతున్నాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గానికి చెందిన 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీతో పాటు 26 డివిజన్ల కార్పొరేటర్ల స్థానాలను 100 శాతం కూటమి తరపున గెలుచుకుంటామని ధైర్యంగా ప్రకటించారు. రూరల్‌లో వైసీపీ రోజురోజుకూ బలహీనపడుతూ క్షీణించిపోతోందని, ఇక ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి నిలబడే వారే లేదని వ్యాఖ్యానించారు. తనతో కలిసి కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని కోటంరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాబలం టీడీపీ వైపు ఎక్కువవుతుండటంతో నెల్లూరు రూరల్‌లో తెలుగుదేశం ప్రభంజనం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. కొత్తగా చేరిన నాయకులకు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

## నేటి నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**నెల్లూరు అగ్రికల్చర్ ఆగష్టు 24, ప్రభాతవార్త :** నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో సోమవారం నుంచి ఈ నెలాఖరు వరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నెల్లూరు అర్బన్ తహశీల్దార్ షఫీ మాలిక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం పాత రేషన్ కార్డుల స్థానంలో ఈనెల 25 నుంచి కొత్త బియ్యం కార్డులను అందిస్తామని వెల్లడించారు. ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి కార్డులు అందని వారికి రేషన్ షాపుల ద్వారా అందిస్తామని తెలిపారు. తమ పరిధిలో మొత్తం 63, 419 రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సిటీ నియోజకవర్గ పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులను ప్రజలకు అందించడం జరుగుతుందని వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డులకు ఎలాంటి రుసుము చెల్లించిన అవసరం లేదని చెప్పారు. అధికార యంత్రాంగ పారదర్శకంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపట్టాలని సూచించారు.

## మట్టిప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**- మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి**




**నెల్లూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త –వైద్యం :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వినాయక చవితి పర్వదినాన్ని కాలుష్య రహిత వినాయక ప్రతిమలతో జరుపుకోవాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని స్థానిక పప్పుల వీధి నందు గల పాండురంగ అన్నదాన సమాజంలో కొండ ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్టు, మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్ మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసే కార్యక్రమానికి వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న జరుపుకోనున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. కొండా ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్టు, ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి సంయుక్తంగా పెద్ద ఎత్తున మహిళలకు మట్టి వినాయకుని ప్రతిమలను అలాగే పసుపు కుంకుమలతో కూడిన చీరలను అందించడం అభినందనీయమని అన్నారు. ఆ గణేశుని ఆశీస్సులు నెల్లూరు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు శ్రీధర్, మెడికల్ అధ్యక్షుడు ప్రదీప్, కన్యకా పరమేశ్వరి మాజీ చైర్మన్ శ్రీరామ్ సురేష్, జ్యోతి ప్రసాద్, సుధాకర్, ఐతా భాస్కర్, వీర, తులసి శ్రీకళ, గంగిశెట్టి రాధా, 6వ వార్డు విజయలక్ష్మీ, వీర, లయన్స్‌క్లబ్ సభ్యులు, 6వ వార్డు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేయింగ్ మిషన్లకు సీలు తప్పనిసరి



**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఉన్న అన్ని రేషన్ షాపు డీలర్లు తప్పనిసరిగా కార్డుదారులకు బియ్యం, ఇతర వస్తువులు ఇచ్చే కాటాలను పూర్తిస్థాయిలో పరిశీలించుకుని సీలు వేయించుకోవాలని తూనికలు కొలతల శాఖ సీఐ ఎస్‌కే రియాజ్ అహ్మద్ అన్నారు. స్థానిక ఖుద్దూస్ షాప్ డీలర్ ప్రాంగంలో ఆదివారం కోవూరు మండలంలో ఉన్న 47 చౌక దుకాణాలకు కాటాలను పరిశీలించి వాటికి సీలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రేషన్ షాపు డీలర్ వారి వారి కాటాలను తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించుకుని సీలు వేసిన తర్వాత మాత్రమే కార్డుదారులకు వస్తువులను పంపిణీ చేయాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం ఈ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## శోభాయమానంగా పల్లకి సేవ



**కోవూరు , ఆగస్టు 24 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు, రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలోఅభిషేకం సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించారు. అనంతరం స్వామి వారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరాలశెట్టి రఘురామయ్య, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## అతి పెద్ద మురుగునీటి శుద్ధి కర్మగారంను (ఎస్.టి.పి) లపై అధ్యానం

**- కమిషనర్ నందన్**





**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకై వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్లకు తెలంగాణ తమిళనాడు ప్రాంతాలలో ఐదు రోజుల స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో నాగోల్ ప్రాంతంలోని హైదరాబాద్ నగరంలోని అతి పెద్దదైన మురుగునీటి శుద్ధి కర్మాగారంను ( ఎస్.టి.పి) నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ సందర్శించి వివిధ అంశాలపై అధ్యయనం చేశారు.

## స్వామి వారి ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలి

**-ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**వెంకటాచలం, ఆగష్టు 24, ప్రభాత వార్త:** భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాల్లో సందర్భంగా రాష్ట్ర జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు వెంకయ్య స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆరాధన ఉత్సవాల సందర్భంగా ఆదివారం వెంకయ్య



స్వామికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సతీమణి జ్యోతమ్మ వెంకయ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ వెంకయ్య స్వామి 43వ ఆరాధనోత్సవాల్లో భాగస్వామిని కావడం, పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వామి ఆశీస్సులతో పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం దక్కడం నాకు పూర్వ జన్మ సుకృతం అని భావిస్తున్నామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు భాగుండాలని ప్రజలందరికీ మంచి జరిగే విదంగా అందరూ సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరుకున్నామన్నారు. వెంకయ్య స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కొనసాగించటం గొప్ప విషయమన్నారు. ఆశ్రమ పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉచితంగా విద్యాభ్యాసం చేస్తున్నారు .జూనియర్ కళాశాల ప్రారంభించే సన్నాహాలు కూడా జరుగుతున్నాయన్నారు. శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం మన సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆరాధన సందర్భంగా సోమిరెడ్డి గొలగమూడికి రావడంతో గ్రామస్తులు క్రేన్ ద్వారా గజమాలతో స్వాగతం పలికారు భాణా సంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## డిఎస్సీ మెరిట్ ఫలితాల్లో సత్తా చాటిన " ' స్ఫూర్తి" విద్యార్థులు



**నెల్లూరు, ఆగస్టు24 ప్రభాతవార్త విద్య :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ2025 మెరిట్‌లిస్ట్ ఫలితాల్లో నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లోని స్ఫూర్తి కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కోచింగ్ సెంటర్‌లో ఉత్తమ విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోచింగ్‌సెంటర్ డైరెక్టర్ పద్మయ్య మాట్లాడుతు ఎస్‌జిటి విభాగంలో జే.వనజ 3వర్యాంకు, ఎస్‌కే.హాజాహరుల్ల5వర్యాంకు, కే.బార్గవి9వ ర్యాంకు, పి.రాజేశ్వరి11వ ర్యాంకు, పి.భువనేశ్వరి16వ ర్యాంకు, ఎస్‌కే.అతహరుల్లా 17వ ర్యాంకులు సాధించటం జరిగిందన్నారు. ఎస్‌ఏ మ్యాథ్స్ విభాగంలో ఏ.నాగశ్రీవల్లి పిజిటిలో రాష్ట్రంలో ప్రథమర్యాంకుతోపాటూ ఎస్‌ఏ మ్యాథ్స్‌లో జిల్లా ప్రథమస్థానం సాధించటం జరిగిందన్నారు. అలాగే గనమల సురేఖ జిల్లా ప్రథమస్థానం, టి.హనుమంతరావు జిల్లా ద్వితీయ స్థానం, డి.సునీత జిల్లాలో 8వ స్థానం, బి.గిరీష్ 9వస్థానాన్ని కైవశం చేసుకోవటం తయకు సంతోషంగా ఉందని, వీరందరూ త్వరలోనే ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరనుండటం మిక్కిలి సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం ర్యాంకులు సాధించిన వారికి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. సంస్థ ప్రతినిదులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 26న లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవ వేడుకలు



**నెల్లూరు, ఆగస్టు24 ప్రభాతవార్త విద్య :** ఈనెల 26న నగరంలోని స్థానిక బాలాజీనగర్(పద్మావతినగర్)లోని శ్రీసాయి దర్బార్(అద్దాల సాయిబాబా మందిరం)లో ఉదయం 9 గంటల నుండి శ్రీ ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను నేత్రపర్వంగా నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు, సాయి బిక్షువు మధుసాయి తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక ఆలయంలో కళ్యాణోత్సవ పాంప్లేట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 25వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటల నుండి ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ సంకీర్తలను నిర్వహించిన అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయటం జరుగుతుందన్నారు. 26వ తేదీ ఉదయం స్వామి వారికళ్యాణం అనంతరం మధ్యాహ్నం అన్నప్రదాన వినియోగం చేయనున్నామని, కళ్యాణోత్సవానికి ఉభయకర్తలుగా నూకల రవీంద్రరాగూర్, బాలా సీతా మహాలక్ష్మీ, సర్రాజు మురళీధరరావు దంపతులు, అన్నదానానికి క్రిష్ణగిరి దేష్‌పాల్ సింగ్ , దేవకిదేవి, యేల్చూరి రామకృష్ణ, రేవతిలు వ్యవహరించటం జరుగుతుందన్నారు. భక్తులు అందరూ పాల్గొని కళ్యాణమహోత్సవాన్ని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి సోదరులను సత్కరించిన గునుకుల దంపతులు



**నెల్లూరు, ఆగస్టు24 ప్రభాతవార్త విద్య :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలను ఆదివారం నగరంలోని స్థానిక రూరల్ ఎమ్మెల్యే కార్యాయంలో ఏఎంసి డైరెక్టర్‌గా ఎంపికైన గునుకుల విజయలక్ష్మీ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌లు మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు కోటంరెడ్డి సోదరులకు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమపై నమ్మకంతో ఏఎంసి డైరెక్టర్‌గా అవకావశం కల్పించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత యుద్ధ నౌక చరిత్రలో ఉదయగిరికి సుస్థిర గౌరవం



**ఉదయగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరికి సుస్థిర గౌరవం ఈనెల 26వ తేదీన విశాఖప ట్నంలోని ఐఎన్ఎస్ ఉదయగిరి పేరుతో స్టెల్త్ ఫ్రిగేట్‌ను భారత నౌకాదళం ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దీంతో ఏపీలోని నెల్లూరు జిల్లా ఉదయగిరికి అరుదైన సుస్థిర గౌరవం దక్కింది. ఎఫ్35 పేరుతో రూపుది ద్దుకుంటున్న భారత యుద్ధ నౌకకు డిజైన్‌లో నిగూఢత్వం, సామర్థ్యంతో బలం అదే సిబ్బందిలో స్ఫూర్తి నింపింది. 149 మీటర్ల పొడవుతో 40 మిస్సైళ్లు ప్రయోగించేలా రూ. 600 కోట్లతో ఈ నౌకను తయారు చేశారు. ఐఎన్ఎస్ ఉదయగిరి యునైటెడ్ అల్టిమేట్ అజేయమైనదని పలువురు తెలిపారు. సంప్రదాయం సాంకేతికతను దాటుకుని, కొత్త యుగం ప్రారంభమవుతుందని ఆశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

**శ్రీసిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో**

## వినాయకచవితి మహోత్సవం



**బుచ్చి ఆగష్టు 24 ప్రభాతవార్త** చెన్నూరురోడ్డులోని మర్రి చెట్ల దగ్గర కొలువైవున్న శ్రీసిద్ధి విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో 27వ తేది బుధవారం వినాయకచవితి పర్వదినం పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు దేవస్థానం అద్యక్షులు గాదంశెట్టి చంగలరావు, ఉపాధ్యాక్షులు కత్తిమహేష్, కారంశెట్టి ప్రసాద్, కాకర పర్తి ప్రభాకర్, ఇన్నమూరి రమేష్, బిపిజి శ్యాం ప్రసాద్, చిన్న వెంకటరమ ణయ్య, దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి చేబ్రోలు మోహన్, ఉపకోశాధికారి చిత్తాతూరు ప్రసాద్ తెలిపారు. వినాయకచవితి పర్వదినం పురస్కరించుకోని ఉదయం 5 గంటలకు స్వామి వారికి అబిషేకం, 6 గంటలకు స్వామి వారికి అలంకారం, 6.30 నిమిషాలకు గణపతిహోమము, స్వామి వారి దర్శనం, తీర్ధ ప్రసాద వితరణ, పుష్పాలంకరణ, భజన కార్యక్రమాలు, గ్రామోత్సవం నిర్వహించబడుతుందని భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకొని స్వామి కృఫకు పాత్రలు కావాలని ఆలయ కమీటి పిలుపునిచ్చారు.

